
# నమ్మకద్రోహం

ఎప్పటిలాగే గుమ్మం లోనే చిరునవ్వుతో నిలబడి ఉంది చాముండి. అయితే ఎప్పటిలాగే రంగారావు చిరునవ్వు నవ్వలేదు. అతడి ముఖంలో కంగారు ఉంది.

రంగారావు కంగారుగానే ఇంట్లో అడుగుపెట్టి తలుపులు వేశాడు. అప్పుడు గమనించింది చాముండి!

భర్తకు వళ్లంతా చెమటలుపట్టి ఉన్నాయి.

బయట చల్లగా ఉంది. మీ వంటి నిండా ఆ చెమటలేమిటండీ! అందామె.




చామూ ఈ క్షణంనుంచీ మనం గొప్పవాళ్లం. ఇకమీదట మనని ప్రపంచమంతా గౌరవిస్తుంది. నేనొక రాజును. నీవు నా రాణివి.

అయితే మీకు చెమటలెందుకు పట్టాయి? అంది చాముండి భర్త మాటలు పట్టించుకోకుండా. అతడిలా మాట్లాడ్డం ఆమెకు కొత్తకాదు. ఒక శుభముహూర్తాన మనం గొప్పవాళ్లమైపోతామని అతడు నాలుగు మాసాలుగా ప్రతిరోజూ చెబుతూనే ఉన్నాడు. ఇలా వంటికి చెమటలు పట్టి ఉండడం మాత్రం ఈరోజే జరిగింది.

## ఏడుపు

తండ్రి కొడుకుతో: "ఏమిట్రా తమ్ముడు అలా ఏడుస్తున్నాడేమిటి? వాడ్నిగాని కొట్టావా ఏమిటి?" గదమాయించాడు.
కొడుకు: "లేదునాన్నా నేను కొట్టలేదు. వాడు అడిగింది ఇచ్చాను అంతే" అన్నాడు.
తండ్రి మళ్లీ: "ఏమిట్రా ఇచ్చిందీ?"
కొడుకు: "మిరపకాయ బజ్జీ నాన్నా!" అన్నాడు

—భోగ శ్రీనివాసమూర్తి

---

అలాకూర్చో! అన్నాడు రంగారావు.

చాముండి నేలమీదనే కూర్చుంది. ఆమెకు ఎదురుగా రంగారావు కూర్చున్నాడు. తన చేతిలోని బ్రీఫ్ కేసును ఇద్దరికీ మధ్య ఉంచాడు.

కళ్లు మూసుకో! అన్నాడు భార్యతో. చాముండి కళ్లుమూసుకుంది. అతడామెను తిరిగి కళ్లు తెరమనే సమయానికి బ్రీఫ్‌కేసు తెరచి ఉంది. అందులో నోట్ల కట్టలున్నాయి. అన్నీ వంద రూపాయిలవి.

ఎక్కడిదండీ ఇంత డబ్బు? అంది చాముండి.

ఎక్కడిదైతేనేం ఇదంతా మనది అన్నాడు రంగారావు.

కానీ ఇంతడబ్బు ఒక్కసారి ఎలా వచ్చింది?

డబ్బొస్తే అలాగే వస్తుంది. ఇది మొత్తం ఎంతో తెలుసా అయిదు లక్షలు... అన్నాడు రంగారావు.

అయిదు లక్షలే? నోరు తెరచింది చాముండి.

కాసేపు ఇద్దరి మధ్యా మాటలు లేవు. చాముండి తేరుకుని ఈ డబ్బు ఎలా వచ్చిందో చెప్పండీ! అంది.

నీకు ఆషాఢభూతి కథ తెలుసా?

ఊఁ

అందులో పరాయి సొమ్ము పూచికపుల్లయినా ముట్టనన్న అభిప్రాయం కలిగించి అప్పుడు నమ్మకద్రోహం చేస్తాడు ఆషాఢభూతి. నమ్మకద్రోహమంటే అదే నమ్మించి ద్రోహం చేయడం. నా యజమాని శేషాచలం కట్టుకున్న భార్యనీ, కన్నబిడ్డల్నీ కూడా నమ్మడు. అందుకే కోటికి పడగలెత్తాడు. నా తెలివి తేటలతో నేనాయన్ని బుట్టలో వేసుకోగలిగాను. నాలుగు మాసాలుగా ఆయనకు నామీద నమ్మకం పెరుగుతోంది. ఇంట్లో ఓ రహస్యపుటరలో ఎప్పుడూ యాభై లక్షలకు తక్కువ కాకుండా రొక్కం ఉంటుంది. మూడు మాసాల క్రితం ఆయన ఆ అరను నాకు అప్పజెప్పాడు. అందులోంచి డబ్బుతీసి ఆయన చెప్పిన వాళ్లకు ఇవ్వడం నాడ్యూటీ. రెండు మాసాలపాటు ఆయన ఆ అర విషయం పూర్తిగా నామీద వదిలివెళ్లేనటించి నన్ను వెయ్యికళ్లతో కనిపెడుతూండేవాడు. ఒక మాసం నుంచి నన్ను నిజంగానే నమ్మసాగాడు. చెప్పాలంటే ఇప్పుడాయనకు డబ్బులెక్క కూడా తెలియదని నా అనుమానం. ఈ రోజు చిన్న అవకాశం వచ్చింది. ఈ బ్రీఫ్ కేసులోకి అయిదు లక్షలు తీసుకుని వచ్చేశాను. మళ్లీ ఇంక ఆ ఆఫీసుకు వెళ్లను.

చాముండి కుతూహలంగా ఈ కథంతా విని మరి ఇప్పుడాయన ఏం చేస్తాడు? అంది.

డబ్బు పోయిన విషయం ఆయనకు తెలియడానికి ఒకటి రెండు రోజులు పట్టవచ్చు. రెండు రోజులు ఆఫీసుకురానని నేనాయనకు ముందే చెప్పాను. అందువల్ల రెండు రోజులదాకా ఏ ఇబ్బందీ లేదు... అన్నాడు రంగారావు.

ఆ తర్వాత?

తర్వాత వేట ప్రారంభమవుతుంది. అది చాలా క్రూరంగా ఉంటుంది. కానీ ఇలా డబ్బు సంపాదించాలంటే ఆ మాత్రపు రిస్కు తప్పదు...

ఆయన పోలీసు కంప్లయింట్ ఇస్తాడా?

ఆ పనిమాత్రం చేయడు. ఇది బ్లాక్ మనీ. వ్యవహారం పోలీసుల దాకా వెళ్లడం ఆయనకే ఎక్కువ ప్రమాదం. ఆయన రహస్యాలు నాకు చాలా తెలుసు. నేను పోలీసులకు దొరికితే ఆయన కథలు చాలా బయటపడతాయి...

అయితే ఆయన ఏం చేస్తాడు?

ఏం చేస్తాడూ అని కాదు— ఏం చేయలేడూ అని ఆలోచించాలి. మహామహా వాళ్లే ఆయనకు ప్రత్యర్థులుగా నిలబడి బతకలేకపోయారు. పాముపగబడితే అది కాటువేసి చంపుతుంది. మనిషి రంగుమారినా శవం మనకు దక్కుతుంది. శేషాచలం గారు పగబడితే మనిషికి రూపురేఖలు కూడా మిగలవు.

చాముండి కంగారుగా ఎంత తాపీగా చెబుతున్నారీ విషయాలు. అలాంటప్పుడు మనకీ వెధవ డబ్బెందుకు? అంది.

వెధవది డబ్బుకాదు మన బతుకు. బతికితే లక్షలతో దర్జాగా బతకాలి. లేదా చావాలి. అందుకే నేనీ నిర్ణయం తీసుకున్నాను. మనమిద్దరం కలిసి ఇక్కణ్ణించి పారిపోదాం. శేషాచలం నుంచి తప్పించుకున్నామా జీవితాంతం సుఖపడతాము. తప్పించుకోలేకపోయామా ఈ వెధవ బతుకు నుంచి విముక్తి లభిస్తుంది. ఏమంటావ్?

చాముండి మాట్లాడలేదు. ఆమె భర్తనూ, డబ్బునూ మార్చిమార్చి చూస్తోంది.

మాట్లాడవేం చామూ అని రంగారావు భార్యవంక చూసి అరే ముఖం నిండా ఆ చెమటలేమిటి? అన్నాడు.

జవాబు అతడికి తెలియకపోలేదు. కాసేపటి క్రితం ఇదే ప్రశ్న ఆమె అతడినడిగింది.

*****


కాపురానికి వచ్చినప్పుడు ఓ ట్రంకుపెట్టె తీసుకుని వచ్చింది చాముండి. ఇప్పుడు ట్రంకు పెట్టెలు పాతబడి పోయాయి. ప్రయాణాలకు వాటినెవ్వరూ వాడ్డంలేదు. అందుకని దాన్ని ఏ పాత సామాన్లు కొనేవాడికైనా అమ్మేయాలని రంగారావు భార్యకు సూచించాడు. చాముండికి మాత్రం దానిమీదింకా మోజుపోక ఆ పని వాయిదావేస్తోంది. వారివివాహమై రెండు సంవత్సరాలయింది. ఆ పెట్టెకిప్పుడు కొద్దిగా తుప్పు కూడా పట్టింది.

ఇంతపెద్ద పెట్టె మనమేం చేసుకుంటాం? అని రంగారావు భార్యతో చాలాసార్లు అన్నాడు కానీ ఇప్పుడా పెట్టె కారి [illegible]

పగతీర్చుకోడవా?

ఆకర్షణకు లొంగి ఆనందించడవా?

అన్న ఓ మనసు సణుగుడు!!!



శేషాచలం రంగారావుకు నెలకు అయిదు వందలు జీతం ఇస్తున్నాడు. ఇటీవలే ఆ జీతం ఆరు వందలు చేసి ఇక మీదట ప్రతి ఏటా వంద రూపాయల చొప్పున పెంచుతానన్నాడు. ఇంటి అద్దెకు నూట యాభై రూపాయలు పోగా అతికష్టంమీద బతుకు రథాన్నీడుస్తున్నాడు రంగారావు. చాముండికి ముగ్గురన్నలున్నారు కానీ వారందరివీ అంతంత మాత్రపు జీవితాలు. ఆమె అక్కడున్న రెండు సంవత్సరాల్లోనూ ఒకే ఒక్కసారి ఆమె పెద్దన్నగారు ఏదో పనిమీద ఆ ఊరు వచ్చినపుడు చాముండిని చూసి వెళ్లాడు. ఆ చుట్టుపక్కల వారెవ్వరికీ చాముండి బంధువుల వివరాలు తెలియవు.

తాను బొంబాయివెళ్లి పోతున్నట్లు చాముండి ముగ్గురన్న గార్లకీ ఉత్తరాలు వ్రాసింది. అడ్రసు తర్వాత వ్రాస్తానని కూడా అందులో రాసింది.

ఇంట్లో చెప్పుకోతగ్గ సామానేమీలేదు. ఉన్నదంతా ఆ ట్రంకు పెట్టెలోకి మార్చగలిగారా దంపతులు. కొద్దిగా బట్టలు, స్టీలు సామాను, అయిదు లక్షల రూపాయలు ఆ ట్రంకులోకి ఎక్కాయి. ఆ ట్రంకును చూస్తే అది అంత విలువైనదని ఎవ్వరికీ అనిపించదు.

రంగారావు బుర్రలో చాలాకాలంగా ఈ పథకం ఉండడంవల్ల తనేఊరు వెళ్లవలసిందీ, అక్కడికి ఎలా చేరుకోవాల్సిందీ అతడు ముందే నిర్ణయించుకున్నాడు.

విజయవాడ వెళ్లే బస్సు ఎక్కి సగంలోదిగి అక్కణ్ణించి విశాఖపట్నం వెళ్లేబస్సు ఎక్కి మళ్లీ సగంలో దిగి రాజమండ్రి వెళ్లే బస్సు ఎక్కి మళ్లీ మధ్యలో దిగి రామచంద్రపురం వెళ్లే బస్సు ఎక్కి ఒక ఊళ్లో దిగి అక్కణ్ణించి గుర్రబ్బండి మీద మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లెటూరుకు వెడతాడు. ఆ ఊరిపేరు చేతవరం.

విజానికా ఊరు చేరడానికి అంత శ్రమ అవసరంలేదు. శేషాచలం మనుషులకి తన ఆచూకీ తెలియడం అసాధ్యం కావాలని అతడలా చేయాలనుకున్నాడు.

రంగారావు ఇంకో తెలివైన పని కూడా చేశాడు. అతడు తన పేరునా, భార్య పేరునా బొంబాయికి టికెట్స్ బుక్‌చేసుకుని, ఆ రోజు ఉదయం రిజర్వేషన్ కోసం లైన్లో నిలబడ్డ మరో దంపతులకు అమ్మేశాడు. ఆ విధంగా తాము రైలు ప్రయాణం చేయకపోయినా రైల్లో ప్రయాణం తమ పేరుతో జరుగుతుంది. శేషాచలం తన గురించి రైల్వే స్టేషన్లో వాకబు చేయిస్తే తాను భార్యతో కలిసి బొంబాయి వెళ్లినట్లు భ్రమపడతాడు. వేట బొంబాయివైపు వెడుతుంది.

రంగారావు తనవైపు మంచి అయినవాళ్లెవ్వరూ లేరు. చిన్నతనంలోనే తల్లిపోయింది. అతడిని పైకి తీసుకుని రావడం కోసం తండ్రి అష్టకష్టాలూ పడ్డాడు. ఆయన్ను బంధువని చెప్పుకునేందుకే అయినవాళ్లు సిగ్గుపడేవారు. అందుకని ఆయన బంధువులందరికీ దూరంగానే ఉండేవాడు. రంగారావు చదువు చివర్లో ఉండగా తండ్రి పోయాడు. అప్పుడు శేషాచలం అతడినాదుకుని చదువు పూర్తిచేయించి తనవద్దనే ఉద్యోగం ఇచ్చాడు. అలా ఆదుకుంటే పేదవాళ్లలో

**ధర్మం**

'అమ్మా... ధర్మం వేస్తే మనకి పుణ్యం వస్తుందటగా'' పదేళ్ల కుర్రాడు తల్లితో

''అవున్రా నీకు తెలియదా? అవును గానీ ఇంతకీ ఏం ధర్మం చేయాలనుకుంటున్నావ్?'' అంది తల్లి.

''తాతగారిలా కాలధర్మం చేయాలనుకుంటున్నానమ్మా'' అన్నాడు అమాయకంగా.

—భోగ శ్రీనివాసమూర్తి

కృతజ్ఞతాభావం ఏర్పడి వాళ్లను తనకు బానిసలు చేయగలదని ఆయన భావం. కానీ ఇప్పుడు రంగారావే ఆయన్ను మోసం చేశాడు.

ఇక రంగారావు ఆచూకీ ఎవరికీ తెలిసే అవకాశం లేదు. అతడు భార్యతోసహా అనుకున్న ప్రకారం చేతవరం చేరుకుని ముందే చెప్పుకున్న ఇంట్లో మకాం పెట్టాడు.

నెమ్మదిమీద ఆ ఊళ్లో కొంతపొలం కొనుక్కోవాలనీ, వడ్డీ వ్యాపారం ప్రారంభించాలనీ అతడనుకుంటున్నాడు.

*******

రంగారావు చేతవరం వచ్చి నెలరోజులు దాటింది. ఇంకా అతడు తన కార్యక్రమాలను అమల్లో పెట్టలేదు. శేషాచలం మనుషులు తనను పసికడతారేమోనన్న భయం అతడిలో ఉంది. తనవద్ద ఇంతడబ్బున్న విషయమెవ్వరికీ తెలియకూడదు. అందుకని కొంతకాలం పాటు ఊళ్లో పరిచయాలు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అనుకున్నాడు. ఆ విధంగా అతడు చాలా మంది ఊరి పెద్దలను సంప్రదించాడు. మెట్రిక్ చదువుకునేవాళ్లని పాతికమంది దాకా ఆడ, మగ ఉన్నారు. వాళ్లకు రంగారావు దంపతులు కోచింగ్ ఇస్తారు.

చాముండికి రంగారావు ధోరణి నచ్చలేదు. దగ్గర అంతడబ్బుంచుకుని పేదాసాదా జీవితం గడపడం ఆమె కిష్టం లేదు. సుఖ జీవితం ఎప్పుడెప్పుడా అని ఆత్రపడుతున్న దామె. రంగారావు నాటం చూస్తుంటే డబ్బు తెచ్చినప్పుడున్న ధైర్యం ఇప్పుడున్నట్లు లేదు. జీవితాంతం ఇలాగే రోజులు గడిపేసే లాగున్నాడు.

కంగారు పడకు చామూ! దేనికైనా టైము రావాలి. ఒక్క సారిగా ఇంత డబ్బుతో ఈ పల్లెటూళ్లో అడుగు పెడితే అందరూ మనని అనుమానిస్తారు. కొన్నాళ్లు వీళ్లమధ్య సామాన్య జీవనం గడిపి, వీళ్ల అభిమానాన్ని చూరగొని ఒక రోజున ఏ లాటరీలోనో డబ్బువచ్చినట్లు ప్రకటిద్దాం. ఆ విషయమై తొందరపడకు. పూర్వపు జీవితంతో పోలిస్తే ఈ పల్లెటూరి జీవితం మెరుగ్గానే ఉంది. ఎవరికీ తలవంచి బతకక్కర్లేదు. కూర, నార ఫ్రీగా దొరుకుతుంది. డబ్బుకోసం వేధించని స్టూడెంట్సు, వాళ్ల తల్లిదండ్రులు కూడా మనవెంతో గౌరవంగా చూస్తున్నారు... అన్నాడు రంగారావు.


అప్పుడు చాముండి అసంతృప్తిగా తలాడించింది. ఆలా మరో రెండు మాసాలు గడిచాయి.

ఒక రోజున రంగారావు ఊళ్లో తిరుగుతూండగా హలో మీ పేరు రంగారావు కదూ అన్న పలకరింపు వినబడింది.

ఆ ఊళ్లో రంగారావు పేరు మార్చుకున్నాడు. అందువల్ల ఈ పలకరింపు వినపడగానే అతడికి పై ప్రాణాలు పైనే పోయాయి. పలకరించిన వైపు దృష్టిసారించి ఉలిక్కి పడ్డాడు.

ఆ వ్యక్తిని రంగారావు గుర్తుపట్టాడు.

అతడిపేరు లక్ష్మీపతి పట్నంలో తనూ తన భార్యా సినిమాకు వెళ్లినప్పుడు చాముండి అతడికి



టికెట్ తీసి పెట్టింది. అలా ప్రారంభమైంది వారి పరిచయం లక్ష్మీపతి కూడా అతడిలాగే మరో భాగ్యవంతుడి ఇంట పనిచేస్తున్నాడు. అతడిని కూడా యజమాని చివర్లో ఆదుకుని ఉద్యోగం ఇచ్చాడు. అతడి నెల జీతమూ అయిదువందలే!

జీవితం మీద నాకు చాలా ఆశలున్నాయి. అందుకే నేను అప్పుడే పెళ్లి చేసుకోదల్చుకోలేదు. అని— మీరు అదృష్టవంతులు. చాముండి గారి వంటి స్త్రీలభిస్తే నిరుద్యోగ పర్వంతో కూడా పెళ్లి చేసుకోవచ్చు. సాధారణంగా అయిదు వందల రూపాయల జీతగాడిని పెళ్లాం గౌరవించదు, ఆదరించదు. అని కూడా లక్ష్మీపతి ఒకసారి రంగారావుతో అన్నప్పుడు రంగారావు తన భార్య గురించి గర్వపడ్డాడు కూడా.

అప్పట్లో లక్ష్మీపతి తరచుగా తన ఇంటికి వస్తూ పోతూండేవాడు. ఇప్పుడు కూడా మొత్తంమీద తన ఆచూకీ పట్టాడు.

మీరా? అన్నాడు రంగారావు. నవ్వాలని ప్రయత్నించినా నవ్వు రాలేదతడికి.

వెతకబోయిన తీగ గాలికి తగలడమంటే ఇదేనను కుంటాను అన్నాడు లక్ష్మీపతి. దాచుకుందామన్నా సంతోషం అతడి ముఖంలో దాగడం లేదు.

మీరు నా కోసం వెతకడమెందుకు? అన్నాడు రంగారావు కంగారుగా.

అదంతా తర్వాత చెబుతాను. ఈ రాత్రికి మీరు మాయింటి అతిథులు. ఎన్నోసార్లు మీ ఆతిథ్యం స్వీకరించి ఉన్నాను నేను. అందులో కొంతైనా బాకీ తీర్చుకోవాలి కదా అన్నాడు లక్ష్మీపతి.

రంగారావుకు మనసులో ఆత్రుతగా ఉంది. శేషాచలం తను చేసిన నమ్మక ద్రోహం తెలిసిపోయిందా? ఆ విషయాన్నాయన బయటకు చెప్పుకున్నాడా? విషయం లక్ష్మీపతి దాకా వచ్చిందా? అతడు తనని ఈ ఊళ్లో ఎందుకున్నావని కారణం అడుగలేదు అన్నీ అతడికి తెలుసా?

లక్ష్మీపతిదీఊరే కావడమూ, తనూ తన అజ్ఞాతవాసానికీఊరినే ఎన్నుకోవడమూ తన దురదృష్టం.

## సవరణ

ఓ ప్రఖ్యాత రచయిత 'కథకుని పాట్లు'' అన్న వ్యాసం రాస్తూ అలాగే కుర్చీలో నిద్రపోయాడు. అది అతని భార్య చూసి దగ్గరకు వచ్చి నవ్వుకుని హెడ్డింగు సవరించి వెళ్లిపోయింది.

రచయితకు మెలకువ వచ్చి చూసుకునే సరికి ''కథ కునికి పాట్లు'' అని ఉంది.

పి.శ్రీనివాసమూర్తి (హిందూపురం)

ఈ దురదృష్టం దేనికి దారితీస్తుందో?

రంగారావు ఇంటికివెళ్లి భార్యకు లక్ష్మీపతి విషయం చెప్పి ఇప్పుడేం చేయాలంటావు? ఈ ఊరు వదిలి పారిపోవాలా లేక మన గురించి ఎవరికీ చెప్పొద్దని

# నమ్మకానికీ ద్రోహానికి మధ్యలంకె!

లక్ష్మీపతిని బతిమాలుకోవాలా? అన్నాడు.

బతిమాలుకుంటే వింటాడా? డబ్బిస్తే ఒప్పుకుంటాడేమో...

డబ్బిస్తే బ్లాక్‌మెయిలర్‌గా మారి అస్తమానూ డబ్బివ్వమని వేధిస్తాడు... అదో నరకం!

చాముండి కాసేపు ఆలోచించి శేషాచలం అనైతికమైన పనులు చేయమని ప్రోత్సహిస్తుంటే ఇష్టంలేక ఉద్యోగం వదులుకుని ఇక్కడికి వచ్చి ప్రశాంత జీవనం గడుపుతున్నామని అతడికి చెప్పండి. మనవద్ద డబ్బున్నట్లు ఎవరికీ తెలియదు కాబట్టి అతికినట్లు అబద్ధం సరిపోతుంది. శేషాచలం మీ మీద పగబట్టాడని మీ గురించి ఆయనకు తెలియనివ్వద్దనీ కూడా కోరండి— అంది.

మంచి అయిడియా ఇచ్చినందుకు రంగారావు భార్యను మెచ్చుకున్నాడు. లక్ష్మీపతికి తను డబ్బుతో పారిపోయి వచ్చినట్లు తెలిసే అవకాశం లేదు. శేషాచలం ఈ విషయాన్ని అందరికీ చెప్పుకోలేదు. లక్ష్మీపతికీ ఆయనకూ ఎట్టి పరిచయమూ లేదు. అందులోనూ అతడు సామాన్యుడు.

ఆ రాత్రి రంగారావు దంపతులు లక్ష్మీపతి ఇంటికి భోజనానికి వెళ్లారు.

లక్ష్మీపతి తల్లిదండ్రులు ముసలివాళ్లు. ఇంట్లో అతడి విధవ అక్కగారు వారికి తోడుగా ఉంటోంది. చిన్న సెంకుటిల్లు మినహాగా వారికా ఊళ్లోఏమీ లేదు. విధవ అక్కగారికి పొలాల మీద ఏటా ఇరవై బస్తాల ధాన్యంవస్తుంది. లక్ష్మీపతి ఇంటికి నెలనెలా సిలును బట్టి వందో రెండు వందలో పంపుతూంటాడు. దానితో వారికి రోజులు గడుస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఇల్లు కూడా తాకట్టులో ఉంది. లక్ష్మీపతి తల్లికి జబ్బు చేస్తే వైద్యానికి డబ్బు అవసరమై ఆ ఇల్లు తాకట్టు పెట్టారు.

రంగారావు లక్ష్మీపతి కథ విని జాలిపడి ఎప్పుడైనా రోజులు బాగుపడితే నేను కూడా మీకు సాయపడతాను అన్నాడు.

మీ రోజులు బాగుపడతాయని మీకునమ్మకముందా? అనడిగాడు లక్ష్మీపతి.

ఉంది. నేను ఆశావాదిని...

నేనూ ఆశావాదినే! మీ కారణంగా నాకు మంచి జరుగుతుందని నేనూ నమ్ముతున్నాను అన్నాడు లక్ష్మీపతి.


రంగారావు ఉలిక్కిపడి లక్ష్మీపతి ముఖం వంక చూశాడు. కానీ అతడి ముఖంలో ఎటువంటి భావాలూ కనపడలేదు.

భోజనాలయ్యాక లక్ష్మీపతి పదండి మిమ్మల్ని ఇంటి దాకా దిడిచి వస్తాను... అన్నాడు. ముగ్గురూ కలిసి రంగారావు ఉంటున్న అద్దె ఇంటికి వెళ్లారు. లక్ష్మీపతి వెంటనే వెళ్లిపోకుండా కబుర్లు ప్రారంభించాడు.

రంగారావుకు కళ్లు మూరుకుపోతున్నాయి. ఎంత ప్రయత్నించినా అతడికి నిద్ర ఆగడం లేదు. చివరికతడు నన్ను మన్నించాలి నేను వెళ్లి పడుకుంటున్నాను... అని వెళ్లి పడుకున్నాడు.

లక్ష్మీపతి మాత్రం ఇంకా వెళ్లలేదు. చాముండి అతడి వంక ఇబ్బందిగా చూసింది.

నీ ఇబ్బందిని నేను అర్థం చేసుకోగలను. కానీ నువ్విప్పుడు నేను చెప్పేది జాగ్రత్తగా వినాల్సి ఉంటుంది. అన్నాడు లక్ష్మీపతి.



హఠాత్తుగా అతడి సంబోధనలో వచ్చిన మార్పును చాముండి కంగారు పడింది. ఆమెకు నోట మాట రాలేదు.

ఇప్పుడు నీ భర్త వెళ్లి పడుకున్నాడు. అది శాశ్వత నిద్ర. నువ్వు మామూలుగా ఊరుకుంటే ఏ గొడవా ఉండదు. లేకపోతే నువ్వే నీ భర్తను మందుపెట్టి చంపేశావని అంతా అనేలా చేస్తాను. నీ దగ్గర అయిదు లక్షలున్నాయని నాకు తెలుసు. నువ్వు నాకు సహకరిస్తే ఈ ఊర్నించి మకాం ఎత్తేసి ఇద్దరం పెళ్లి చేసుకోగలను. గతం మర్చిపోయి నువ్వు నాతో హాయిగా జీవించవచ్చు. నాకు నువ్వంటే ఇష్టం అన్నాడు లక్ష్మీపతి.

అంటే నువ్వు ఆయన్ను చంపేశావా? అంది చాముండి.

చంపలేదు. మందు పెట్టానంతే. ఇప్పుడా మందు చంపేసి ఉంటుంది...

ఆయన నీకేమన్యాయం చేశారు?

అంతా అన్యాయమే చేశాడు. శేషాచలం దగ్గర అయిదు లక్షలు కొట్టేశాడు నమ్మకద్రోహంచేసి...

నువ్వు శేషాచలం మనిషివా?

కాదు...

మరైతే శేషాచలానికాయన నమ్మకద్రోహం చేస్తే నీకేం?

నా యజమాని గణపతి శేషాచలం మిత్రుడు. శేషాచలం ఈ విషయాన్ని గణపతికి చెప్పుకున్నాడు. అది వినగానే గణపతికి పనివాళ్లను నమ్మకూడదన్న భావం ఏర్పడింది. కేవలం నమ్మకం కోసం ఆయన నన్ను చేర దీశాడు తప్పితే నావల్ల ఆయనకు ఇతర ప్రయోజనాలు లేవు. అందుకని ఆయన వెంటనే నాకో రెండు వేలు చేతికిచ్చి మరెక్కడైనా ఉద్యోగం చేసుకోమని చెప్పి పొమ్మన్నాడు. ఇది జరిగి రెండు నెల్లయింది. ఎక్కడా నాకుద్యోగం దొరకడంలేదు. ఎవరి దగ్గరకు వెళ్లినా పూర్వానుభవం గురించి అడుగుతున్నారు. గణపతి దగ్గర అనుభవం గురించి చెబితే ఆయన పనిలోంచి ఎందుకు తీసేశాడూ అంటున్నారు. మరికొందరు సిఫారసులు కావాలంటున్నారు. గణపతి నన్ను ఎవ్వరికీ సిఫార్సు చేయడంలేదు. మీ ఆయన చేసిన నమ్మకద్రోహం గణపతికి మనుషులపై నమ్మకాన్ని పోగొట్టింది. అది అప్పట్నించి నేను మీ ఆయన కోసం అన్వేషిస్తున్నాను. అనుకోకుండా ఆయనే నాకు దొరికాడు. నేను నా పగ తీర్చుకున్నాను. నువ్వు ఈ రాత్రంతా ఆలోచించుకుని రేపు నీ నిర్ణయం చెప్పు. కానీ ఒక్క విషయం ఇది మా ఊరు. ఇక్కడ నేను ఏమైనా చేయగలను. నువ్వు నన్నేమీ చేయలేవు. నీ దగ్గరున్న అయిదు లక్షలూ మన పెళ్లికి నువ్విచ్చే కట్నంగా భావించి నిన్ను పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను. నువ్వు ఊ అంటే చాలు మనమెక్కడికైనా వెళ్లిపోయి హాయిగా ఉండొచ్చు అన్నాడు లక్ష్మీపతి.

చాముండి అంతా మౌనంగా వింది. మాట్లాడాలంటే ఆమెకు ఏడుపు వస్తోంది. కొద్దిసేపటిక్రితం వరకూ ఆమె తన ఈ ప్రపంచానికే రాణిననుకుంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఎన్నికల్లో ఓడిన ప్రధానమంత్రిలాగుంది.

> ### "రజీ"
>
> "ఈల వేసి గోలచేసి ఆడాళ్లను కంగారు పెట్టే రజీ ఎవరో తెలుసా?" అడిగాడు కామేశం.
>
> "నాకు తెలియదుకానీ ఎవరో చెప్పరా?" అన్నాడు రామేశం.
>
> "అబ్బే... ఏం లేదురా వంటింట్లో స్టవ్ మీదున్న కుక్కర్" చెప్పాడు కామేశం.
>
> —భమిడిపాటి ఎస్వీరావ్(చందానగర్)

ఇంత చిన్న కారణానికి ఆయన్ను చంపేస్తావా? అన్నీ వివరంగా మాకు చెబితే మేమే నీకు సాయపడేవాళ్లం గదా అందామె ఏడుపు నాపుకుంటూ.

నీ భర్త చేసిన నమ్మకద్రోహాన్ని నేనెలా క్షమించగలను? నమ్మకద్రోహి స్వార్థాన్ని చూసుకుంటాడు. అందువల్ల ఇతరులకు కలిగే నష్టం గురించి ఆలోచించడు.

అంత దుఃఖంలోనూ చాముండి ఆశ్చర్యపడింది. ఈ ప్రపంచంలో మంచిచెడ్డలు, తప్పొప్పులు సమతూకంగా ఉండే ఏర్పాటు చేశాడు భగవంతుడు. తప్పు చేసిన మనిషిని తప్పు సహించుకునే మరో మనిషి శిక్షిస్తాడు.

నమ్మకద్రోహమంటే నీకు అసహ్యం— నేనిప్పుడు నిన్ను ప్రేమిస్తే నా భర్తకు నమ్మకద్రోహం చేసినట్లు కదా? అంది చాముండి.

నీ భర్త చేసిన నమ్మకద్రోహం అంటేనే నాకు అసహ్యం. ఎందుకంటే నేనూ గణపతి దగ్గర్నుంచి అయిదో, పదో లక్షలు కొట్టేయాలనుకున్నాను. మీ ఆయన కారణంగా నాకా అవకాశం పోయింది! అన్నాడు లక్ష్మీపతి.

ఈ మాటలు విని చాముండి స్తబ్దుపడిపోయింది.

రంగారావు నమ్మకద్రోహం చేశాడని కాదు లక్ష్మీపతి బాధ!

తనకు నమ్మకద్రోహం చేసే అవకాశం పోగొట్టాడని!

చాముండి ఆలోచిస్తూండగానే లక్ష్మీపతి ఆ ఇంట్లో వెతికి అయిదు లక్షలూ తీసుకుని నువ్వంటే నాకిష్టం. నువ్వు కాదంటేనే ఇంకో స్త్రీని పెళ్లాడతాను. నేను నీకు మాత్రం నమ్మకద్రోహం చేయను. రాత్రంతా ఆలోచించుకో అని వెళ్లిపోయాడు.

తనిప్పుడేం చేయాలా అని చాముండి ఆలోచిస్తోంది.

రంగారావుకీ తనకీ రుణం తీరిపోయింది. అందుక్కారణం అతడు చేసిన నమ్మకద్రోహం.

భావిసుఖాలనాశించి తను లక్ష్మీపతితో వెళ్లిపోతే అప్పుడు తను రంగారావుకు ద్రోహం చేసినట్లవుతుందా!

చాముండి ఆలోచిస్తూనే ఉంది.

తాత్కాలికావేశంతో ఆమె మనసు భర్తవైపు మొగ్గుతోంది. భర్తను చంపిన పాతకుడిపైన పగతీర్చుకోమంటోంది.

ప్రజల ముందు నిలబడి వాగ్దానాలు వల్లించి ఎన్నికల్లో నెగ్గిన నాయకులే డబ్బు ఎరకు లొంగి పార్టీలు మారి పదవులు సంపాదించుకుంటున్నారు. తమను నమ్మిన పార్టీ నాయకులను వెన్నుపోట్లు పొడిచి నమ్మకద్రోహులు చేస్తున్నారు. వారి నమ్మకద్రోహానికి అలిగి ఆవేశపడే వారెటువంటివారు?

క్రమంగా లక్ష్మీపతి వద్దనున్న అయిదు లక్షలూ చాముండి నాకర్షించక తప్పదని చరిత్ర చెబుతోంది.

కానీ ప్రస్తుతానికి చాముండి ఆలోచిస్తూనే ఉంది.

●

